చిన్నకథ

పానకాలు కొడుకు

శ్రీ మా గోఖలే

"సుందరమ్మగారూ బట్టలు వెయ్యండిపొద్దెక్కింది దబ్బున రేవు కెళ్లాలి?" అని కేకేశాడు నాకలి పానకాలు, పూనారి మాసిన బట్టలమూట దింపుకుంటూ.

"ఒక్కక్షణం ఆగరా చాకలీ, నా కూతురు కంటుంటో వొక్కత్తే నాకా హైరాన పడ్తున్నా! పొద్దు ఇణుంచీ, ఏవూళ్ళొచ్చినా ముందొస్తిగా నాకీ ముట్టు ముక్కుపక్కలై కూచుంటుంది" అంది చావడిలో మూలగా కూచున్న సుందరమ్మత్తల్లి రామాయమ్మ.

"నా కేరు పానకాలని అటుమొన్న నవంగా చెప్పాను గదండి రామాయమ్మగారూ? కొంచెం పేరుపెట్టి పిలవండి బాగుంటుంది" అన్నాడు పానకాలు.

"చెప్పావు నాయనా చెప్పావు? అసలే నాకీ వూరు కొత్తగా వుంటుంది ఎన్నిసార్లొచ్చినా! ఏదో కన్నకూతురు కదా అని యింతా పెద్దతనం వచ్చినా ఆ రైళ్ళెక్కి కిందా మీదా పడ్తూ ఇంత దూరం వచ్చా? వస్తేఏంసుఖం? వచ్చిన మొదలు యిదిగో యీ విధంగా యీ వూరివార్తో అడ్డమైన మాటలూ అని పించుకుంటూ? మావూళ్లో మటుకు తేరుచాకలివాళ్లూ? వాళ్లకీ లెక్కలేం లేవు! అసలీ వూరు ఆచారాలే వేరు! అందుకే నాకు భయమేస్తుంది ఈవూరు వొద్దామనుకుంటే!" అంది రామాయమ్మ కుక్కసరిగా.

"ఏమిటే అమ్మా భయం వేస్తున్న దంటున్నావే? అప్పుడే యింటిమీద పులి కుళ్ళిందా ఏం? నీతో యిదే చావు! వచ్చినప్పట్నుంచీ యిల్లూ యిల్లూ అంటావు! యిక్కడలేని బంగారం అక్కడమటుకేం వుందమ్మా! వుడు పానకాలా! అమ్మగారి బట్టలు కూడా వేస్తాను. చూశావా పానకాలా? మా అమ్మ ఎప్పుడూ ఇంతే" అంది వంటింటి పొగలోంచి బయటపడి తెప్పదిల్లుకుంటూ వచ్చిన సుందరమ్మ.

"ఏమోనమ్మ! మీ వూరి చాకళ్ళ పేర్లు జ్ఞాపకం పెట్టుకుంటం నా తరం కాకుండా వుంది! నిన్నా మొన్న మీ అయ్యగారి భాగ్యగావాలువచ్చింది. పేరేమోయినా!" అంది రామాయమ్మ సంభాషణ తిరిగిదారిన పెడ్తూ.

"ఏం లేదండి సుందరమ్మగారూ. అందరు పిల్చే పేరుంది గందా ఆ పేరు పెట్టి పిలవమంటున్నా. మరింకేం లేదు లెండి" అన్నాడు పానకాలు పక్క చూపులు చూస్తూ.

"మా అమ్మ మాటను పట్టించుకోకు పానకాలా, పెద్దతనంవచ్చింది. అన్నట్టు ఇవ్వాళే నీ పెళ్ళాం అలివేలు రాలేదేం పానకాలా? యి స్త్రీబట్టలు వేయిం చుకు వెళ్తానంటే?" అంది సుందరమ్మ

"అదేంటో సుందరమ్మగారూ మొన్న చేస్తానంటి కడుపులో ఏంటో తిప్పుతున్న దంటున్నదీ! నిన్న రేత్తిరి కంకుసార్లు వాంతులైనై! ఎకాయెకా వుందని యింటో కదలకుండా పండు కుంది. అదేం సెయ్యకుగదండీ సుందరమ్మగారూ?" అన్నాడు పానకాలు వొక్కసారి పెళ్ళాన్ని తల్చుకుని కీరు కారిపోతూ.

"ఇంకేం! నెల తప్పింది కావాలట్నా! యీవిషయాలన్నీ నీకేం తెలుస్తుందిలేపాపం! ఈసారన్నా కాస్త జాగ్రత్తపడండి, పానకాలూ. పాపం దానికిముడుసార్లు కడుపు పోయిందే అమ్మా." అంది సుందరమ్మ పానుభూతితో.

"అయ్యొబర్మా! పని పాటలు చేసుకుంటూ పిడికాళ్లల్లే వుంటారు వీళ్ళకికూడాకడుపులుపోతయిటే సుందరమ్మా? ఎంత చిత్రం! వొంట్లో ఏమున్నా జబ్బులున్నయ్యేమో పాపం!" అంది రామాయమ్మ నిట్టూరుస్తూ.

"ఈ కోజుల్లో జబ్బులకేం కొదువ లెండి రామాయమ్మగారూ! యీమాసిన బట్టలన్నీ జబ్బులున్నయ్ పూరంతా, మరిమరుమట్టుకు రావంటండీ?" అన్నాడు పానకాలు రామాయమ్మ ధోరణిని అనుమానిస్తూ.

"అవుల్లే పాపం! నువ్వు ఏమో అనుకున్నాగానీ—" అంటున్న రామాయమ్మ మాటల్ని సుందరమ్మ పెడగ నివ్వలేదు.

"పోనీలే అమ్మా, అందరి కష్టాలూ మనం అనుకుంటూ తీరుస్తామా—ఏదో పాపం అనుకుంటం తప్ప! ఏమోలే పానకాలూ యీసారన్నా ఓ పని కందు మీ కడుపున పుట్టే అదే మాకు సంతోషం" అంది సుందరమ్మ.

"చల్లని మాటన్నారు సుందరమ్మగారూ, అదే పదేలు! ఎనకమా ఆడది సువ్వకునుల్లే ఎట్టుండేదో మీకు తెలవదంటండి సుందరమ్మగారూ! మరా సలిజరం పట్టుకున్నప్పుడు ఆ డాబుసరు ఏంగో బిల్లిచ్చాడు! సలిజరమైతే నిలబడిందిగాని అప్పుట్నించే యిదిగో యీ జబ్బు పట్టుకుంది! తుమ్మను దింపి మొద్దు సెత్తుకున్నట్టయిందండి మా పని సుందరమ్మగారూ! యీ పాలి ఏమైనాసరే నని, అమాంబాళ్లగారి వైద్యికం చేయిస్తుండా. మరా ఏడుకొండలు ఎంకటేశ్వరుడయ్య ఎట్టుంటదో! దబ్బున బట్ట లెయ్యండి సుందరమ్మగారూ యియాల దబ్బున యింటి కెల్లాల!"

బరువుగా పెద్ద పెద్ద అంగలేసుకుంటూ రెండు పెద్ద మూటల్తో, చాకలి చేసున్న కొలకుపూర సుందరమ్మ చావిరేవు చేరుకున్నారు పానకాలు.

రేవంతా కంటి చింతి గొంతుల్తో, రామయ్యా, ఓ రామయ్యా, రంగయ్యా రంగయ్యా-టుర్-అంటూ తమ కష్టం సరుచుపోయి లకు ప్రకారం పదాలు మోగిస్తూ తమ శ్రమ సంకట్లో మునిగి పోయి వున్నారు చాకిపనివారు. తనకు ముందరే వచ్చి రేవులో పని చేసుకుంటున్న తోటి వారిని ఓసారి కలియ చూసి, తన బండద్వార బరువు దింపుకున్నాడు పానకాలు.

"ఏం కాలాన్నా! [illegible] లాదినకు వాంతులెత్తుతున్నయ్యంట నిజమేనా?" అడిగింది పక్కబండ వద్ద నున్న కనకాలు పెళ్ళాం కాసులు.

"ఏం కాసులా, యీ యవారం నీకాగ్గూడా వొచ్చిందీ? దాని కేమో రెండుసార్లు వాంతులెత్తినయ్యో లేదో అప్పుడే వూరంతా గప్పుమంటే? సంగతేంటో మీ ఒదిన్నే అడిగి తెలుసుకోరాదూ?" అన్నాడు పానకాలు నిగ్గుతో నవ్వుకుంటూ.

"ఓ ఈరమ్మత్తా, ఓ నాగం పిన్నీ, ఓ గురవాలు మావా, ఓ మారిగాడండి రాండి రాండి మా ఆలికి లాదినెనెలదప్పిందంట గాండి రాండి!" అనగా చింది కాసులు, రేవు గిరుకుమ కేట్టు.

ముందు గురవయ మావొచ్చాడు. ఆ తరువాత ఈరమ్మత్త వొచ్చింది, ఆపైన నాలంపిన్నీ-కాసేపట్లో ముఖ్యులైన చాకలి పెద్దలంతా పానకాల్ని చుట్టుకున్నారు.

"ఏరా? నిజమేనంట్రా పానకాలూ?" అడిగాడు గురవయమావ.

"నిన్న రేత్తిరి మా ముసద్ది చెప్పింది అలివేలుకు నిజంగానే సెలకెప్పిందని!" అంది ఈరమ్మత్త.

"ఈసారన్నా కాత్తె బద్రంగా వుండయ్యా. పానకాలూ! మంచులు కాత్తె గట్టిగా యిప్పిచ్చు!" అంది నాగంపిన్ని.

"మూడుసార్లనంగా కడుపుపోయె! యింకేమన్నా వుండనా ఆడగూతురుకూ? కోడుగుడ్డు సాన యిప్పియ్యరా పానకాలూ, నొల్లు గొట్టిపడ్డ!" అంది ఈరమ్మత్త.

"ఆవుపాలల్లో అదేందో లేగ్యం కలిపిస్తారట, ఆ ఆళార్లయ్యను కనుక్కోరాదంట్రా పానకాలూ?" అన్నాడు సూరిగాడు.

"దాన్ని కొన్నాలు ముట్టబోకురా పానకాలూ; ఆనక ఏం అనుకుంటే ఏం నారదకం!" అంది నాగంపిన్ని.

"అమ్మోరికి మొక్కుకున్నా వంట్రా పానకాలూ?" అంది ఈరమ్మత్త.

"ఏమి కొండల ఎంకటేశ్వరుడూడా మొక్కున్నా" అన్నాడు పానకాలు వూపిరి తెచ్చుకుంటూ.

♦ ♦ ♦

ఏడాది గడిచింది. ఓ మంచిరోజున పూరిజనం చూస్తుండగా బరువైన చాకి మూటల్తోపాటు గుండంటి కాసులు సెల్ల పిల్లవాడి బరువుకూడా అదనంగా వంకి పెత్తుకుని తీగా చాకి రేవు చేరాడు అలివేలూ, పానకాలు.

"ఒరేయ నిన్న పానకాలూ? మీ అయ్య చాకిబండను యిప్పుడె వూడ బెరుక్కుంటూకెట్టా?" అంది కాసులు పానకాలు కొడుకు బుగ్గలు వొత్తుతూ.

"అబ్బ వూరుకోవే కాసులూ! చూడు బుగ్గలెట్టా ఎగ్రలడ్డయ్యో?" అంది అలివేలు పసిపిల్ల తల్లల్లే.

"అబ్బో! యిప్పుట్నించే కొడుకు మీద ఈగవాల్నిచ్చేట్టు లేదే తల్లా! అయితే రేపిదు పెద్దోడైనాక ఈడికి నాకి మాటకూడా నువు పెత్తావో లేదో అదీ చూస్తాలే!" అంది కాసులు మాతి విరుస్తూ.

"ఏరా? మీ అయ్య బట్టలుతకి పెడ్తావా అమ్మ బట్టలుతకి పెడ్తావా? సెప్పవేంరా బోసిసచ్చీ?" అంది ఈరమ్మత్త పిల్లవాడి మెహంలో మెహం పెడ్తూ.

"ఆడిసెవులో యిప్పట్నించీ దేనికే సరిసిన బట్టలూ, మురికి నీలా మారి పోస్తారూ? పదండా తలకూ యీసడ జవానికేం పన్లా! ఏరా బల్లోడా? ఏవిటికిరా నవుతుండావూ? ఛీ ఛీ!" అంటూ మడ్చట పడ్డాడు గురవయ మావ పిల్లవాడి పాల పెదిమెల్ని చల్లగా వొత్తుతూ.

"అ అ! యీ గురవయ మావ మనపానకాలు కొడుక్కు కలకేసరు పని కాలీసేసి పెట్టేట్టుండే!" అంది కాసులు పసలబడి నవ్వుతూ.

"కలకేరవుతాడో కండక్టవుతాడో ఎవరికి తెలుసుద్దీ, కాలం కలిసిరావాలి గాని! అయినోరంతా గూడ నన్నా మొగాన గీత గీసుకు అయినారంటే కానులా? ఒరేయ పానకాలూ? యిదిగో యిప్పుడే పెబుసున్నా! నీకాడేవన్నా సరుకుంటే యీగ్గీ చాకి బండల సాయలకు రాగీమాకి—ఆనకి నువు ఏమనుకున్నా సరే." అన్నాడు గురవయ మావ, దూరం చూసినట్టు.

"మా బాబును బల్లోళ్ళు ఏపిస్తా!" అన్నాడు పానకాలు, లోపల ఏదో సెట్టినట్టు.

♦ ♦ ♦

ఎవరో తోస్తున్నట్టు వళ్ళి అయిదో ఏట దుకుసు [illegible] బడి పిల్లలకు సప్పులు [illegible] పానకాలు.

"ఈ అబ్బాయి ఎవర్రోయ, నల్లగా నేరేడుపండల్లే?" అన్నాడో బడి పిల్లవాడు పక్కబడి పిల్లవాణ్ణి, సప్పు, బెల్లం నములుతూ.

"మన బట్టలుతికే అచాకలి పానకాలు కొడుకే నట్రా!" అన్నాడా పిల్లవాడు పానకాలు వినేట్టు.

ఆనాడంతా పానకాలు వొళ్ళు గుగ్గురుపెట్టయి, జ్వరం తగిల్నట్లయింది.

♦ ♦ ♦

"అలివేలూ? ఓ అలివేలూ? యిల్లంతా చూసినా ఎక్కడా అగుపడకేం యీ అలివేలూ? అదేమిటే అలివేలూ యింటోనే కూకుని మాట్టాడ వేమే? ఏంవోత్తుండావే ఆ మాటలకూ కునీ? ఏందమ్మోస్ కాయితాలు బొత్తిపెత్తుండావు?" అంది హడావుడిగా వొచ్చిన దూరపు యింటి గుగ్గమ్మ, అలివేలు కెదికి పట్టుకుంటూ.

"పిల్లోడికి పుస్తకంకుట్టి పెడ్తుండాలే. ఏం దురగమ్మక్కా ఎంతకో అడావుడిగా వచ్చావు. ఏంటి కత? కూకో." అంది అలివేలు.

కూకుంటే చాకేవ కదురుద్దమ్మోవ్ శివుడి గుడి కాడికి దోసకాయల బండొచ్చిందని ఆరరమ్మ సెబుతేనూ నీవుకూడా వస్తావేకూసని యిటాగా లగెత్తుకొచ్చా. అన్నట్టు నీ కొడుకు బాగా సదువుతుండాడంటగా? ఇప్పుడెన్నో కళాసూ?" అంది గుగ్గమ్మ.

"అదేందో సెంట్రీ పాఠమంట!" అంది అలివేలు తడువుకుంటూ.

"అబ్బో! సానాదాకా వచ్చాడన్న మాట! ఎనక మాయిర్లరు పిల్లల్నీ బళ్లా ఏపిస్తానంటే చిరాబావ గంగాయినీపిచ్చు కోలేదుగా! అయినా యీ సదువులు మనకేంకేస్తయ్యో తెలవన్నా తెలవదు గందా! ఏమోనమ్మ ఎవన్నడిగినా సాకలాళ్లకు సదువెందుకంటుంటారు!—అదిగో పానకాలు బావ రానే వొచ్చాడు, యిగ నువేం కనుల్లా? ఎల్లాస్తా అలివేలా—" అంటూ పానకాల్ని ఓచూపు చూసి చల్లగా వెళ్లింది గుగ్గమ్మ.

"పిడేడీ? యింటి కొచ్చాడా?" అనడిగాడు పానకాలు, బిగితీసుకుపోయిన గొంతుతో.

"యింకా రాలేదు—ఏం? ఏమున్నా జరిగిందా?" అంది అలివేలు, పానకాలు వాలకానికి జంకిపోతో.

గురవయ మావా, ఈరమ్మత్తా ఏంతచూపులు చూస్తూ లోపలికొచ్చారు.

"ఎంత పని జరిగిందో చూశావా పానకాలూ?" అన్నాడు గురవయ మావ, చెమట తుడ్చుకుంటూ.

"ఆ సూరయ్యగారింటి కాణ్ణుంచి యిప్పుడే వొస్తుండా. వీ డెంత పని చేశాడు! వూళ్ళో తలెత్తుకు తిరక్కుండా చేశాడు!" అంటూ కుప్పన కూలిపొయ్యాడు పానకాలు.

"ఏంటయ్యా? ఏం జరిగింది? నువన్నా చెప్పు మావా—?" అంది అలివేలు భయంతో.

"ఈ పిల్లోడు" కాస్తా ఆ సూరయ్యగారి ఒక్క కొడుకు పట్లూడగొట్టాడు! ఆ అబ్బాయి మాతంతా సిట్టిపోయి పైపట్లు బాలగూడినై! అందుట్టో సూరయ్యగారు తలుసుకుంటే ఎంత పనైనా జేస్తాడు!" అన్నాడు గురవయ మావ.

"అయ్యొ బగవంతుడా!" అని మూలిగింది అలివేలు.

"వుత్తిపున్నానికి ఎందుకు కొడ్తా రయ్యా ఏ పిల్లో డైతే మటుకూ? ఆ సూరయ్యగారి పిల్లోడు వీణ్నేం మాటలన్నాడో, ఏం తిట్టాడో నిజం ఎవురికి తెలుసుద్దీ? పిల్లలు పిల్లలు తగవాడుకుంటే ఏ పురుమటు కేం జేస్తారూ?" అంది ఈరమ్మత్త.

"ఈడే మారాజు కొడుకని అంత లావాసామి కొడుకును కొట్టాడూ? నీ పుటకెంతా నువెంత? వూళ్లో పెద్ద మడుసులు ఎన్నెన్ని మాటలన్నా నిన్న బళ్ళో చేరిపిస్తిమి! నివరకి యిట్టాగా మాట నిలబెట్టం? ఆ సూరయ్యగారబ్బాయి వూళ్ళో పదిమందితో చెబుతుంటేయిన్నా. పేన్సలి అడుగుతే యియ్యలేదని బడొదిలి పెట్టినాక బయట పట్టుకుని మూతిమీన పెడీపెడీ కొట్టాడంట! యీడు మన కడుపున నెడపుట్టాడు! అసలేడీపీడూ?" అన్నాడు పానకాలు కళ్ళు పెద్దవిచేస్తూ.

"లొందర పడమాకరా పానకాలూ, అసలు జరిగిన సంగతేందో నీకు సరీగా తెలువదు. నేను విశారించి కనుక్కున్నాగా! మన పిల్లోడు సాకలిపిల్లోడు గనక ఆ సూరయ్యగారబ్బాయికి సులకకైందట. యీ రిద్దరికి ఎనకసావాసాల్లు కీసులాటలు జరిగినయ్యంట. మనోడు సాకలోడు గనక తిన్న దెబ్బలన్నీ తిన్నట్టే కిక్కురు మనకుండా కూకునేవోడు, యిదిగో యెవారం యియాళ యిట్టా అడ్డం తిరిగింది! యీడు ఆ సూరయ్యగారబ్బాయిని పేన్సలి అడిగిన మాటైతే నిజమే! పోరా సాకలోడా నీ కెవడిస్తాడూ! అన్నాడంట ఆ యబ్బాయి! అడి వొనిలి పెట్టినాక! యిందాక ఏమన్నావు' మళ్లీ అన్నాడంట మనబ్బాయి. ఆపిల్లోడుఅప్పుడన్నా ఊరుకోకూడదూ యీడి యవాగంచూసి? మళ్లీ 'మాయరా సాకలోడా!" అన్నాడంట! అసైన మూతిమీన ఒక్కటి పీకాడంట ఆ పిల్లోడి మూతెంట రకతం చిళ్లిపడి మనేతలికి యీడికి అదురుబుట్టి లగెత్తాడంట! నేన్లె ఎతుకుతే ఆ తాటితోపులో దాంకునున్నాడు." రహస్యం పూసగుచ్చినట్టు చెప్పాడు గురవయ మావ.

"బడిపంతులు అగుపించి అబ్బాయిని బళ్ళోకి పంపిస్తే యింకి మాటదక్కదన్నాడు. ఆ సూరయ్యగారు వూళ్ళో లేడు. ఆయనొస్తే యింకేం అరుస్తాడో? ఎంతన్నాయం, ఎంతన్నాయం!" అంటూ నోట్లో పైపంచ కుక్కుకున్నాడు పానకాలు.

ఇంతలో తలగుడ్డ చుట్టుకుని, కిర్రు చెప్పుల్తో ఓ రైతు గబగబ లోపలకు వచ్చి.

"ఇదిగో పానకాలయ్యోవ్? మీ పిల్లోడు మాకు ఆసిరుపెద్ద కాలవ గెట్టుమీద అగుపించి, నేను యింతోసోట చదువుకుంటాని కెట్టున్నా, మా అయ్యోళ్ళతో చెప్పు, ఆ సి మళ్లీ మాటినిపిచ్చుకోకుండా లగెత్తుకెల్లాడు" అంటూ రొప్పుతూ చెప్పేసి, ఒక్కక్షణం పానకాలూ, అలివేలూ, గురవయమావా, ఈరమ్మత్త మొహాలు చూసి అట్లాగే నిలబడి పోతూ "ఏం పానకాలూ? ఏం? ఏం జరిగిందేం?" అనడిగాడు.

రత్నప్రయత్నవేదం

(WITH CALCIUM & GOLD)

సువర్ణము మొదలగు భస్మములు చేర్చబడినవి. నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, అత్యుష్ణము గుండెదడ, కాళ్ళు తీపులు మొదలగు సమస్త మేహములు హరించి బలమును, కాంతిని, నరముల పటుత్వము, అపరిమిత ధాతుపుష్టి నిచ్చును. అనేక యోగ్యతా పత్రములు గలవు.

20 మి డబ్బిరు. 3-12 0 పోస్టేజి 1-0-0

అడ్వాన్సుగా పంపవలెను.

ఇండియన్ మెడిసిన్ హౌస్,

లక్ష్మీటాకీస్ రోడ్డు - విజయవాడ-2.

తుషార్

వనస్పతి

తుంగభద్ర
ఇండస్ట్రీస్ లిమిటెడ్
కర్నూలు

ASP 71 5/54

విశాలాంధ్ర

బిచ్చగాడు మృత్తికా శిల్పము

చిత్రరచన : లింగాధర్

ఎహిరన్‌బర్గ్ సాహిత్యవ్యాసాలు:

కావ్యరచనలో రచయితలవ లంబించవలసిన పద్ధతులు

ఉద్విగ్నత, వాస్తవికత, శిల్పదృష్టిలేనిరచయితలు

వాస్తవిక జీవిత చిత్రణ, కళావైదగ్ధత, ఉద్వేగాదులు లేనిదే ఉత్తమ కళ ఆవిర్భవించదనీ, రచయిత దేనిపైబడితే దానిపై ఎనర్జిపైబడితే వారిపై వ్రాయ లేడనీ, ఇల్యా ఎహ్రెన్‌బర్గు తన సాహిత్యవ్యాసంలో స్పష్టంచేస్తున్నారు.

మనకళ్ళముందరే సమాజం మారుతున్న కాలంలో, చాలా త్వరితగతిని ప్రజలు అభివృద్ధిచెందుతున్న కాలంలో, మనం నిరసించుతున్నాం. అయితే ప్రజలంతా ఒకేవేగంతో లేక ఒకేవిధంగా అభివృద్ధిచెందరు. అందుచేతనే, భావవైరుధ్యాల (Spiritual Contradictions) మధ్యగాక్షు తెలియని రచయిత తన పాత్రల ప్రవర్తనను తప్పుగా చిత్రించుతాడు. అలాంటి రచయిత తప్పులను బయటకు తీసుకురావాలి. కోర్టు విచారణలాంటి రుచిమాపించే విమర్శనాత్మక వ్యాసాలు లేకుండానే ఇది సాధ్యమవుతుందని, మార్క్సిస్టు ప్రామాణిక గ్రంథాలు (క్లాసిక్స్) మనకు తెలియజేశాయి.

సాహిత్య విమర్శకులు, రచయితల మధ్యగాక్షుపు పొరాబాట్లనుకూడా బయట పెట్టాలి. ఉదాహరణకు ఒక రచయిత గ్రంథంలో పాత్రలప్రవర్తన చాలబాగా వివరించబడినా, ఆ పాత్రలు సజీవంగా వుండవు. అలాంటి పొరపాట్లను బయట పెట్టాలి.

తాను వ్రాసేగ్రంథం తనలో ఒక పరిపూర్ణ భాగం అని రచయిత భావించని పుస్తకాలు, నవరచనకు ప్రసవవేదనలాంటి శ్రమను పడని పుస్తకాలు, రచయిత ఉద్దేశ్యాలు ఎంత సదుద్దేశ్యాలయినప్పటికి కూడా—సాధారణంగా అవి చాలా తిక్కుపరకం పుస్తకాలవుతాయి.

అలాంటి రచయితకు తన పాత్రలతో పరిచయమూవుండదు. వాటిని అర్థంచేసుకోలేడు. స్వజనాత్మక రచనయొక్క మనస్తత్వం తెలిసివుంటే, విమర్శకులు అరని అపజయాలను విశదపరచడానికి అవకాశం వుంటుంది.

రచయిత దేనిపైబడితే దానిపైన ఎవరిపైబడితే వారిపైన వ్రాయలేడు. విమర్శనాన్ని ఎన్నుకోడంలోను, పాత్రలను ఎన్నుకోడంలోను ప్రతి రచయితకూ ఒక పరిమితి వుంది. ప్రతి రచయితకూ, అతడెంత పెద్దవాడైనా, కొన్ని అడ్డుగోడ లున్నాయి. ఒక నవలారచయితే, తాను నివసించే సమాజంచేత నడుపబడతాడు. ఈ విషయం అందరికీ తెలిసినదే. కాని రచయిత స్వీయ చరిత్రచేత, తన అనుభవం, తన ప్రవర్తన చేతకూడా ప్రభావితుడై నిశ్చయింపబడి తన రచన సాగించుతాడు.

ఒకరి ఆజ్ఞానుసారం రచయితలు వ్రాయలేరు.

మన నవలలు, చిన్న కథలు కొన్ని పాఠకునిలో ఉపేక్షాభావం కలుగచేస్తున్నాయని లెనిన్‌గ్రాడ్ ఇంజనీరు వ్రాసిన విషయం నిజమే. శిల్పం సరిగా లేనందున ఇలాంటి భావం కల్గుతోందని విమర్శకులంటారు. కాని ఇందుకు కారణం మరోచోట వుందని నా భావం.

పాఠకుని ఉద్విగ్నపరచే రచయితలు మనకున్నారు. దాదాపు వారంతా మంచి శిల్పులే. పాఠకుని కదల్చని రచనలు కూడా కొన్ని వున్నాయి. వాటిలో తప్పనిసరిగా శిల్పం లోపించిందని అనడానికి వీలు లేదు. గత పదేండ్ల లోను మన రచయితల శిల్పం పెరిగింది. యుద్ధానికి పూర్వం కంటె మామూలు నవల లేక కథ పూర్వంకన్నా ఎక్కువ స్థాయి కలిగి వుంది.

ఒకసారి, విప్లవానికి పూర్వపు పత్రికల పైళ్ళను తిరగేస్తున్నాను. "రస్కోయి బొగాట్‌స్టవో" (Russian Riches "రష్యా సంపద") "జర్నల్ ఫ్యూ ఆల్" (Magazine for all "అందరి పత్రిక") "సాంప్రెమెన్నీ మిర్" ("Modern World" —"ఆధునిక ప్రపంచం") మొదలైన పత్రికలను తిరగ వేస్తున్నాను. ఆరోజుల్లో చెకోవ్, గోర్కీ, బ్లాక్ మొదలైన వారు రాస్తున్నారు. వారితోపాటు డజన్లకొద్ది మామూలు నవలా రచయితలు, కవులూ వ్రాసినవి ప్రచురించబడినాయి. వీరి రచనలు చాలా నిస్సారంగాను మోటుగాను వున్నాయి. వారి రచనలతో నేటిసాధారణ సోవియటు రచయిత రచనలను పోల్చిచూస్తే, ఇప్పటి మన రచయితలే బాగా వ్రాస్తున్నారని చెప్పాలి.

కొన్ని పుస్తకాలు చప్పగా వున్నాయని లెనిన్‌గ్రాడ్ ఇంజనీర్ భావించడానికి కారణం వాటిలో శిల్పం లోపించడంవల్ల కాదు. నిజానికి అదొక్కటే కారణం కాదు.

బాగా వ్రాయడం ఎలా అని ప్రశ్నించినప్పుడు లియో టాల్‌స్టాయి చాలా విలువైనసలహాలు రాసిచ్చాడు: (1) నీకే అభిరుచి కల్గిందని వాటిని గురించి వ్రాయబోకు. (2) పుస్తకం వ్రాయాలని నీకు ఉద్దేశం ఉండి కూడా, నీవు తప్పనిసరిగా దానిని వ్రాసితీరాలి అన్నభావం నీలో లేకపోతే, అసలు వ్రాయడమే మానివేయి.

(మిగతా 6వ పేజీలో)

సోవియట్ కార్మికులకు వైద్య సౌకర్యాలు

ఆరోగ్యాభివృద్ధికి వైద్య సంస్థల నిరంతర కృషి

సోవియటు రష్యాలో ప్రజల ఆరోగ్యం కాపాడడానికి ప్రతి ఫ్యాక్టరీలోను, మిల్లులోను, గనిలోను, విద్యుచ్ఛక్తి కేంద్రంలోను, పెద్ద పొలములోను, వైద్యసంస్థలు వున్నాయి. ఈ సంస్థలలో పనిచేసేవారు, ఆయా ప్రాంతాల కార్మికుల ఆరోగ్యమును గురించి శ్రద్ధతీసుకుంటారు.

ఉదాహరణకు: యూరల్స్ యంత్ర నిర్మాణ కర్మాగారంలో 800 మంది వైద్యులు, 700 మంది పనివాళ్లూ వున్నారు. వీరు కార్మికులలో వైద్యశాస్త్ర విషయిక విద్యను ప్రచారం చేస్తూ వుంటారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, వైద్య సంస్థలు ఎన్నో వున్నాయి. ఎక్స్‌రేర గదులు, లేబరేటరీలు తదితర సౌకర్యాలు యిందులో కలుగచేయబడ్డాయి. అదేవిధంగా తష్‌కెంటు బట్టల మిల్లులలోవున్న వైద్య సంస్థలలో కృషిచేస్తున్న డాక్టర్లు 1000. వీరుకాక అనేకమంది నర్సులు వున్నారు.

ఆధునిక యంత్రాలు, సాధనాలు యిందులో అమర్చబడ్డాయి. ఇదే విధంగా మిగిలిన ప్రదేశాలలో వైద్య సంస్థలు దక్షతతో నడపబడుతున్నాయి.

ఆరోగ్యాభివృద్ధికి సౌకర్యాలు

వైద్య సౌకర్యానికి కార్మికులు యేమీ చెల్లించనక్కరలేదు. ఉచితంగానే ప్రభుత్వ ఖర్చులతోనే సోవియటు రష్యాలో వైద్య సౌకర్యం ఏంతచూపులు చూస్తూ లోపలికొచ్చారు.

"ఎంత పని జరిగిందో చూశావా పానకాలూ?" అన్నాడు గురవయ మావ, చెమట తుడ్చుకుంటూ.

"ఆ సూరయ్యగారింటి కాణ్ణుంచి యిప్పుడే వొస్తుండా. వీ డెంత పని చేశాడు! వూళ్ళో తలెత్తుకు తిరక్కుండా చేశాడు!" అంటూ కుప్పన కూలిపొయ్యాడు పానకాలు.

"ఏంటయ్యా? ఏం జరిగింది? నువన్నా చెప్పు మావా—?" అంది అలివేలు భయంతో.

"ఈ పిల్లోడు" కాస్తా ఆ సూరయ్యగారి ఒక్క కొడుకు పట్లూడగొట్టాడు! ఆ అబ్బాయి మాతంతా సిట్టిపోయి పైపట్లు బాలగూడినై! అందుట్టో సూరయ్యగారు తలుసుకుంటే ఎంత పనైనా జేస్తాడు!" అన్నాడు గురవయ మావ.

"అయ్యొ బగవంతుడా!" అని మూలిగింది అలివేలు.

"వుత్తిపున్నానికి ఎందుకు కొడ్తారయ్యా ఏ పిల్లో డైతే మటుకూ? ఆ సూరయ్యగారి పిల్లోడు వీణ్నేం మాటలన్నాడో, ఏం తిట్టాడో నిజం ఎవురికి తెలుసుద్దీ? పిల్లలు పిల్లలు తగవాడుకుంటే ఏ పురుమటు కేం జేస్తారూ?" అంది ఈరమ్మత్త.

"ఈడే మారాజు కొడుకని అంత లావాసామి కొడుకును కొట్టాడూ? నీ పుటకెంతా నువెంత? వూళ్లో పెద్ద మడుసులు ఎన్నెన్ని మాటలన్నా నిన్న బళ్ళో చేరిపిస్తిమి! నివరకి యిట్టాగా మాట నిలబెట్టం? ఆ సూరయ్యగారబ్బాయి వూళ్ళో పదిమందితో చెబుతుంటేయిన్నా. పేన్సలి అడుగుతే యియ్యలేదని బడొదిలి పెట్టినాక బయట పట్టుకుని మూతిమీన పెడీపెడీ కొట్టాడంట! యీడు మన కడుపున నెడపుట్టాడు! అసలేడీపీడూ?" అన్నాడు పానకాలు కళ్ళు పెద్దవిచేస్తూ.

"లొందర పడమాకరా పానకాలూ, అసలు జరిగిన సంగతేందో నీకు సరీగా తెలువదు. నేను విశారించి కనుక్కున్నాగా! మన పిల్లోడు సాకలిపిల్లోడు గనక ఆ సూరయ్యగారబ్బాయికి సులకకైందట. యీ రిద్దరికి ఎనకసావాసాల్లు కీసులాటలు జరిగినయ్యంట. మనోడు సాకలోడు గనక తిన్న దెబ్బలన్నీ తిన్నట్టే కిక్కురు మనకుండా కూకునేవోడు, యిదిగో యెవారం యియాళ యిట్టా అడ్డం తిరిగింది! యీడు ఆ సూరయ్యగారబ్బాయిని పేన్సలి అడిగిన మాటైతే నిజమే! పోరా సాకలోడా నీ కెవడిస్తాడూ! అన్నాడంట ఆ యబ్బాయి! అడి వొనిలి పెట్టినాక! యిందాక ఏమన్నావు' మళ్లీ అన్నాడంట మనబ్బాయి. ఆపిల్లోడుఅప్పుడన్నా ఊరుకోకూడదూ యీడి యవాగంచూసి? మళ్లీ 'మాయరా సాకలోడా!" అన్నాడంట! అసైన మూతిమీన ఒక్కటి పీకాడంట ఆ పిల్లోడి మూతెంట రకతం చిళ్లిపడి మనేతలికి యీడికి అదురుబుట్టి లగెత్తాడంట! నేన్లె ఎతుకుతే ఆ తాటితోపులో దాంకునున్నాడు." రహస్యం పూసగుచ్చినట్టు చెప్పాడు గురవయ మావ.

"బడిపంతులు అగుపించి అబ్బాయిని బళ్ళోకి పంపిస్తే యింకి మాటదక్కదన్నాడు. ఆ సూరయ్యగారు వూళ్ళో లేడు. ఆయనొస్తే యింకేం అరుస్తాడో? ఎంతన్నాయం, ఎంతన్నాయం!" అంటూ నోట్లో పైపంచ కుక్కుకున్నాడు పానకాలు.

ఇంతలో తలగుడ్డ చుట్టుకుని, కిర్రు చెప్పుల్తో ఓ రైతు గబగబ లోపలకు వచ్చి.

"ఇదిగో పానకాలయ్యోవ్? మీ పిల్లోడు మాకు ఆసిరుపెద్ద కాలవ గెట్టుమీద అగుపించి, నేను యింతోసోట చదువుకుంటాని కెట్టున్నా, మా అయ్యోళ్ళతో చెప్పు, ఆ సి మళ్లీ మాటినిపిచ్చుకోకుండా లగెత్తుకెల్లాడు" అంటూ రొప్పుతూ చెప్పేసి, ఒక్కక్షణం పానకాలూ, అలివేలూ, గురవయమావా, ఈరమ్మత్త మొహాలు చూసి అట్లాగే నిలబడి పోతూ "ఏం పానకాలూ? ఏం? ఏం జరిగిందేం?" అనడిగాడు.